www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 180 | శనివారం | 26, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

● **ర్యాలీలో పాల్గొన్న సీఎం తదితరులు**

**హైదరాబాద్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# సింధు జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

● **మోడీ లక్ష్యంగా హఫీజ్ ప్రేలాపనలు**

**లాహోర్,ఏప్రిల్ 25(వార్త వేదిక సూర్య):** పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హఫీజ్ సయీద్

మిగతా 2లో..





# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

● **ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటితపోరాటం**

● **శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్**

**శ్రీనగర్,ఏప్రిల్ 25(వార్త వేదిక సూర్య):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు

మిగతా 2లో..

# యూపిలో వేయిమంది పాక్ జాతీయులు

● **గుర్తించే పనిలో పడ్డ యోగి సర్కార్**

**లక్నో,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠిన ఆంక్షలు విధించింది. సింధు జలాలను రద్దు చేయడంతోపాటు- అన్ని రకాల దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకుంది. పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసింది. భారత్ లో ఉన్న పాక్ జాతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఏప్రిల్ 29 లోపు పాక్ జాతీయులు ఏ ఒక్కరూ ఇండియాలో కనిపించొద్దని ఆర్డర్స్ పాస్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత





# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

● **మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు**

● **వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు**

**సిద్దిపేట,ఏప్రిల్ 25(వార్త వేదిక సూర్య):** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి

మిగతా 2లో..

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

● **ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

● **యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**



**సిద్దిపేట,ఏప్రిల్ 25(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన

మిగతా 2లో..

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం


● **హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం**

● **ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమ యంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై

మిగతా 2లో..



# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

● **వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు**

● **బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి**

● **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్ 25(వార్త వేదిక సూర్య):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు

మిగతా 2లో..



# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

◆ **దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**

**గౌహతి,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దుతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారంజరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు.

మిగతా 2లో..



# అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

◆ **ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం**

◆ **పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు**

**లాహోర్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్ర వాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను

మిగతా 2లో..

# పాక్ పౌరుల జాబితా పంపండి

**రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్ షా ఆదేశం - అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య):** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య



ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సింధు జలాలు ఆపేస్తే...
# మీ ఊపిరి ఆపేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హస్తం ఉన్నట్లు- గుర్తించిన సంగతి తెలిసిందే. హఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరు పాక్ నుంచే ఎల్‌ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూప్‌లకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు..అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ ఘోర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## ధాన్యం కొనుగోలులో
# తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

(మొదటి పేజీ తరువాయి)

వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు,



బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్‌ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## కాంగ్రెస్‌ను, మోడీని
# ప్రశ్నిస్తూనే ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మల్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు.

ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య): హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టు బడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర




భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# లష్కరే కమాండర్ అల్తాఫ్ హతం

## కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

శ్రీనగర్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య): జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు- దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు- గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక



సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ- సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇం-టె-లిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు- ఇతర ఏర్పాట్లు- వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

# కాశ్మీరులో అలజడులే ఉగ్రవాదుల లక్ష్యం

## రైల్వే ఆస్తులు, కశ్మీర్ పండిట్లు లక్ష్యం

### దాడులపై నిఘావర్గాల అంచనా

న్యూఢిల్లీ,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య): కాశ్మీర్‌లో విధ్వంసం సృష్టించే లక్ష్యంతో ఉగ్రవాదులు ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. ఇటీవల దాది కూడా ఇందులో భాగమని భావిస్తున్నారు. అక్కడ సాధారణ పరిస్థితిలు రాకుండా చూడడమే వీరి లక్ష్యమని తెలుస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాలు, కశ్మీరీ పండిట్‌లతోపాటు కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో భద్రతా దళాలు మరింత అప్రమత్తమైనట్లు-అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నిఘా వర్గాలు ఈ విషయాలను పసిగట్టినట్లు తెలిసింది. జమ్మూ కశ్మీర్‌లో పనిచేసే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు- నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లినవారే. దీంతో దాడుల ముప్పు దృష్ట్యా రైల్వే భద్రతా సిబ్బంది తమ బ్యారక్‌ల నుంచి బయటకు రాకుండా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు కశ్మీరీ పండిట్‌ల లక్షయంగా దాడులు చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్‌ఐ ప్రణాళికలు వేస్తున్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. వీరితోపాటు- శ్రీనగర్, గాందెర్బల్ జిల్లాల్లోని పోలీసు సిబ్బందికి కూడా హెచ్చరికలు జారీ చేశాయి. ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉందన్న వార్తల నేపథ్యంలో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి.

## ఉగ్రదాడిపై అసోం
# ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసినట్లు-సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు.

బీఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. మరోవైపు.. అమినుల్ వ్యాఖ్యలపై ఏఐయూడీఎఫ్ పార్టీ స్పందించింది. ఇతను చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ వ్యాఖ్య తన వ్యక్తిగతమని చెప్పుకొచ్చింది. పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతూ మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం హిమంత బిశ్వ శర్మ హెచ్చరించారు.

## అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు- సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు- భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.

## యూపిలో వేయిమంది పాక్ జాతీయులు

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్తాన్‌పై భారత్ చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటికే పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసిన భారత్.. వారిని దేశం నుంచి పంపించే చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలో ఏమూలన పాకిస్తానీలు ఉన్నా గుర్తించి వారిని ఏప్రిల్ 29లోగా దేశం నుంచి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అమిత్ ఉత్తర్వులతో ఆయా రాష్ట్రాలు చర్యలు చేపట్టాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పాక్ జాతీయులను గుర్తించే పనిలో పడ్డారు. యూపీలో పెద్ద ఎత్తున పాక్ జాతీయులు ఉన్నట్లు- గుర్తించారు. యూపీ పోలీసు ఉన్నతాధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం రాష్ట్రంలో 1,000 నుంచి 1,200 మంది పాకిస్తానీ జాతీయులు నివసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారిక బహిష్కరణ ఉత్తర్వు ఇంకా అందలేదు. ఆదేశం జారీ అయిన వెంటనే స్వదేశానికి తిరిగి పంపే పక్రియను ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసారన్ గడ్డి మైదానంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యగా భారత ప్రభుత్వం నిర్ధారించింది.తీవ్రవాదాన్ని అంతంచేయడమే లక్షయంగా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేసింది.

## కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

### నివాళి అర్పించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్25(వార్త వేదిక సూర్య): ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్‌ఎల్వీ, జీఎస్‌ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## వాగు మురుగుతో అవస్థలు పడుతున్న ప్రజలు

### ఎమ్మెల్యేను కోరిన కాలనీవాసులు

**గండిపేట్,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. ట్రైల్స్ విల్లాస్ వాగు సమీపంలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన వారిలో వాగుకు అనుకోని ఉన్న అపార్ట్ మెంట్ వాసులు వారు ఆ వాగు నుంచి వస్తున్న డ్రైనేజీ వాసన వల్ల ఇబ్బంది పడుతున్నామని వివరించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్ కు తక్షణమే ఒక ప్రణాళిక రూపొందించి ఆ సమస్య రాకుండా చూడమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రావణ్ కుమార్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బి నగర్ పలు డివిజన్లలో జెండా పండుగ

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో పలు డివిజన్ లలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. జెండా పండుగ కు ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమల నగర్ చౌరస్తా వద్ద, చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రబాత్ నగర్ చౌరస్తా, ఫణిగిరి కాలనీ, కొత్తపేట డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ వద్ద, నాగోల్ డివిజన్ పరిధిలో



జైపూరి కాలనీ చౌరస్తా, చాణక్యపురి కాలనీ వద్ద నిర్వహించిన జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

### - జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, 25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా, 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన్ కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా, 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైలి, శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రైలి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణచంద్రరావు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, 25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణ చంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీ కృత జిల్లా



కార్యాలయాల భవన సముదా యంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# బిట్స్ పిలానీ - పీజేటీఎస్ఏయూల మధ్య అవగాహన ఒప్పందం

**గండిపేట్,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బిట్స్ పిలానీల మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం చేసుకున్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని అగ్రి హబ్ లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి.రాంగోపాల్ రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై ఇరుసంస్థల అధికారులు సంతకాలు చేశారు. పరస్పరం ఒప్పంద పత్రాల్ని మార్చుకున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మకమైన సంస్థల మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పందం సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు, పీహెచ్ డీ విద్యార్థులకు పరిశోధన సలహాలు ఇవ్వడానికి దోహదం చేస్తుందని బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి.రాంగోపాల్ రావు అన్నారు. ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలిసి నాణ్యమైన పరిశోధనా పత్రాలు ప్రచురించడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. దుబాయ్ తోపాటు దేశంలోని 4 చోట్ల బిట్స్ క్యాంపస్ లు ఉన్నాయని, అందులో ప్రతి ఏటా సుమారు 600 మంది పీహెచ్ డీలో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు.

దేశంలోనే మూడవ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ నెట్వర్క్ బిట్స్ పిలానీ సంస్థకు ఉందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వివరించారు. వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత ప్రాచీన వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండోదని, ఇది అమెరికా ల్యాండ్ గ్రాంట్ మోడల్ లో ఏర్పాటయిందని అని తెలిపారు. గ్రామీణ



స్థాయి వరకు అత్యంత పటిష్టమైన పరిశోధన నెట్ వర్క్ కలిగి ఉండడంతో పాటు అనేక వ్యవసాయ విద్య, విస్తరణ సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా కలిగి ఉండి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో నిమగ్నమైందని అన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం తీసుకురావాలనే లక్ష్యంతో తాము ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఇందుకోసం డిజిటల్ అగ్రికల్చర్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. బిట్స్ ఫిలానితో జరిగిన ఈ అవగాహన ఒప్పందం వల్ల తాము అనుకున్న మానవ రహిత వ్యవసాయ లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ పరిజ్ఞానం (హార్డ్ వేర్), బిట్స్ పిలానిలోని సాఫ్ట్ వేర్ కలిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటల సాగుకు ఉపయోగపడే అగ్రి రోబోల రూపకల్పన జరగాలని జానయ్య ఆకాంక్షించారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యాల గురించి సమావేశంలో వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, బిట్స్ పిలాని డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డాక్టర్ సంకేత్ గోయల్, వర్సిటీ అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డాక్టర్ రాములు, డిజిటల్ అగ్రికల్చర్ సంచాలకులు డాక్టర్ బాలాజీ నాయక్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను పండుగలా జరుపుకుందాం: ఎస్.వెంకటేష్ కుర్మ

### కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ సాధించిన విజయాలను ప్రజలందరిలోకి తీసుకెళ్లాలంటూ పిలుపు

**మైలర్‌దేవ్‌పల్లి, 25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
వరంగల్‌లో జరుగనున్న భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ సభను జయప్రదం చేయడంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములయ్యేందుకు పిలుపునిచ్చారు రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కుర్మ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఎదురైన అనేక కష్టాలు, పోరాటాలను గుర్తు చేస్తూ, ప్రత్యేక రాష్ట్రం సాధన అనంతరం తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తోందని తెలిపారు. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ యువతకు ఆదర్శంగా నిలుస్తోందని, వారికి నాయకత్వాన్ని అందించే దిశగా పని చేస్తోందని చెప్పారు. రాబోయే కాలం యువతదేనని, వారు పెద్ద సంఖ్యలో ఈ సభలో పాల్గొని పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇప్పటికే మైలర్ దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి వందలాది కార్యకర్తలు బస్సుల ద్వారా సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ రజతోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణంగా ఉండేలా, కుటుంబసభ్యులతో కలిసి పండుగలా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉగ్రదాడిపై ఆగ్రహ జ్వాలలు: రాజేంద్రనగర్‌లో యువత, ప్రజల నిరసన

### పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బాబుల్ రెడ్డి నగర్‌లో భారీ ప్రదర్శన, దిష్టిబొమ్మ దహనం

**మైలర్‌దేవ్‌పల్లి,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
జమ్ము కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాం సమీపంలోని బైసారన్ లోయలో ఇటీవల పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదనను కలిగించింది. ఈ దాడిపై నిరసనగా శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతంలో స్థానిక యువత, పెద్దలు, నాయకులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజలంతా ఐక్యంగా సమావేశమై ఉగ్రవాద కార్యకలాపాలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి, మైనరలైట్లు వెలిగించి, దేశభక్తిని ప్రతిబింబించే నినాదాలతో ప్రదర్శనను ఉజ్వలంగా చేశారు. వందలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమం శాంతియుతంగా సాగింది ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు మాట్లాడుతూ... దేశ భద్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరిదీ. ఇటువంటి దాడులు మన మనస్సును కలచివేస్తున్నాయి. ప్రభుత్వం ఉగ్రవాద మూలాలను ధ్వంసం చేయడానికి తీవ్ర చర్యలు తీసుకోవాలి వారు పేర్కొన్నారు.
వక్తలు ఈ సందర్భంలో మాట్లాడుతూ... ఇటువంటి చర్యలు దేశం శాంతిని భంగపరచే ప్రయత్నాలని పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యతతో నిలబడి, దేశ భద్రతకు తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం యువకులు, నాయకులు, విద్యార్థులు తదితరులు



పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, 25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవనం నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అనంతరం దాడిలో మృతి చెందిన మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వారికి అన్ని రకాల సహాయక సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఉగ్రవాదులు అత్యంత కఠినంగా శిక్షించాలని




డిమాండ్ చేశారు. టీజీఈజెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి మాట్లాడుతూ, తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు పార్వతి సత్యనారాయణ, జిల్లా అడిషనల్ ప్రధాన కార్యదర్శి కే శంకర్, నాయకులు జి చక్రపాణి, ఎల్ కృష్ణ, ఎస్ వెంకటేశ్వర్లు, ఏ సుభాష్, జి సుమీత్, పి సంజీవ్, ఏ రమేష్, డి వేణుగోపాల్, పి సత్తయ్య బి ప్రభాకర్, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గాప్రసాద్, కెవిఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, భూముల రామ్మోహన్, ఏ సుధాకర్, బి మోహన్, జి రాజా వేణు, సిహెచ్ బాపూ, బి మనోజ్, ఎం జయకృష్ణ, ఎస్ గంగాధర్, బి రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఆర్ రవికిరణ్, బి శ్రావణ్ కుమార్, ఏ సునీత, ఎన్ గోపాల్, మోసిన్ అహ్మద్, బి వెంకటరమణ, ఏ సతీష్ కుమార్, జే రామ్ కుమార్, ఎండి అజార్, తిరుపతి, వెంకటేశం లు పాల్గొన్నారు.

### జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో మృతులకు

# మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**గండిపేట్,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని ద్రవింప జేసిన ఘటనగా అభివర్ణించబడుతోంది.

ఈ దారుణ ఘటనలో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ఉషారాణి నాయకత్వంలో నార్సింగ్‌లోని ప్రధాన కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, సంఘ సేవకులు పాల్గొన్నారు.

వారందరూ మౌనంగా కొవ్వొత్తులు చేపట్టి, మృతుల పట్ల ఘనమైన నివాళులు అర్పించారు. దేశంలో శాంతి, భద్రత కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని, ఉగ్రవాదాన్ని తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఉషారాణి అన్నారు..

# విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం -2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్ లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి



సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186



మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

**రామన్నపేట,ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వలిగొండ రామన్నపేట, బిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మోసం చేస్తుందని ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపినారు. నేడు గ్రామానికి 30 నుంచి 50 ఇండ్లు ఇస్తున్నామని మభ్యపెడుతున్నారు. ఇండ్ల కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులని అప్లై చేసుకున్న ప్రతి వారి పేరు గ్రామసభలో చదవడం గ్రామసభలు కూడా ముగిసి మూడు నెలలు అవుతున్న నేటికీ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వకపోవడం, నేడు సర్వేల పేరుతో గ్రామాల్లో తిరగడం చాలా విడ్డూరంగా ఉంది అని తెలిపినారు.

కనీసం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామంలో కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కాలేదు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన కొన్ని బేస్ మెంట్లు కట్టినప్పటికీ వాటికి డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు,జాడ కూడా ఊసులేదు. ఇది కేవలం స్థానిక సంస్థల ఎలక్షన్ కోసం ఆడుతున్న నాటకమని ప్రజలు అంతా గమనిస్తున్నారు అని నియోజకవర్గ వ్యాప్తంగా నకరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేసిన అభివృద్ధి మాత్రమే కాన వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సుమారు 18 నెలలు గడుస్తున్నా నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉంది అని ప్రజలు ఎలక్షన్స్ ఎప్పుడు వస్తాయా అప్పుడు కర్రు కాల్చి వాత ఎప్పుడు పెడతామని ఎదురుచూస్తున్నారు అని 420 హామీలతో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినంక ప్రజలకు నమ్మి నాన్న పోస్తే వడియాలు కాలేదు అన్నట్లు నేడు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉంది అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి పదిమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం ద్వారా సుప్రీంకోర్టు ఎప్పుడు వారి సభ్యత్వం రద్దు చేస్తుందో తెలవక పోయిన పదిమంది ఎమ్మెల్యేలు అయ్యో కేసీఆర్ పాలన మాత్రమే బాగుంది అని బహిర్గతంగా టిఆర్ఎస్ పార్టీలోకి రావాలని చూస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి ఏప్రిల్ 27వ తారీఖున వరంగల్ జిల్లా కేంద్రంలో 25వ వసంతం పూర్తి చేసుకోవడం సందర్భంగా కేసీఆర్ ఏర్పాటు చేసిన చలో వరంగల్ సభవైపు తెలుగు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని మండల వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని పల్లివాడ గ్రామంలో నేడు పోస్టర్ ఆవిష్కరణతో పాటు టిఆర్ఎస్ దిమ్మకు కలర్ వేయించడం జరిగిందని ఏది ఏమైనా రాష్ట్ర ప్రజలు మొత్తం 6 గ్యారంటీల ప్రభుత్వం ఎప్పుడు పోతుందో అని ఎదురుచూస్తున్నారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంకణాల శేఖర్ రెడ్డి, అవనగంటి నరసింహ, కళ్లెం స్వామి, పావురాల నరసింహ, దండిగ చెందు ,దండిగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలి

## మన ఆలోచన సాధన సమితి డిమాండ్

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చుక్కల సత్యనారాయణ, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మోత్కూరులో బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల దాటిన ఇంకా పేదరికం ఆకలి నిరుద్యోగం నయవంచన దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో చైతన్యం తీసుకురావడానికి మన ఆలోచన సాధన సమితి పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ 15న తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ఆవిర్భవిందని ఈ సమితికి కటకం నర్సింగ్ రావు వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ సాధన సమితిని తెలంగాణలో విస్తరించేందుకు గ్రామ గ్రామాన బీసీలను చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని.. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా మోత్కూరు మండలంలో బీసీ నాయకులతో సమావేశమైనట్లు తెలిపారు.



జనాభాలో మేమెంతో మాకంతే వాటాతో పాటు బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. తాము చేసే ఉద్యమానికి బడుగు, బలహీన వర్గాల ప్రజలు, బిసి నాయకులు పార్టీలకతంగా సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మన ఆలోచన సాధన సమితి జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, గూడ చెన్నయ్య, ముద్రబోయిన లచ్చయ్య యాదగిరి గౌడ్, స్థానిక బీసీ సంఘాల నాయకులు ఎడ్ల శ్రీను , నిలిగొండ మత్స్య గిరి, లింగంపల్లి రఘు వర్ధన్, బిరుదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములకు మోక్షం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,(వార్తా వేదిక సూర్య):** భూవివరాలు రికార్డులలో తప్పుగా నమోదైన, రికార్డుల్లో నమోదు కాకపోయిన భూభారతి చట్టంతో (భూ భారతి పోర్టల్) సులభతరంగా పరిష్కరించుకోవచ్చని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా, కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్యలు ఉండవని, భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో తప్పుల సవరణతో పాటు అక్రమంగా పట్టాలు అయిన ప్రభుత్వ, భూదాన్, దేవాదాయ భూముల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం మోక్షం కల్పించిందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అపీల్ వ్యవస్థని తీసుకొచ్చిందన్నారు.

భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారతి- 2025 చట్టం ద్వారా రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో రూపొందించిన మ్యాప్‌ను పాస్‌బుక్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూమి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం భూభారతి చట్టం ద్వారా కల్పించడం జరిగిందన్నారు.

రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, భూముల సర్వే ఇకపై సులభతరంగా అవుతాయన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్టుకు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం వరంగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా పేదలకు న్యాయం జరుగుతుందని, వారి భూములు కాపాడేందుకే భూరక్షణకు చట్టం తీసుకురావడం జరిగిందని వివరించారు. రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా వారి పక్షాన నిలిచి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,

భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో భూ రికార్డులలో నమోదు చేసి భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**గట్టుప్పల, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** ఈ నేల 30న గట్టుప్పల మండల కేంద్రంలో జరిగే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలకులు మారిన ప్రజా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని పాలక ప్రభుత్వాలను ఆయన విమర్శించారు . ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని కోరారు. మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. .సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ, అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.




ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల నాయకులు బొట్టు శివకుమార్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, టేకుమెట్ల కృష్ణ, రావుల నరసింహ, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, పెదగాని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## గంజి మురళీధర్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, జిల్లా చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారి (డి.ఓ.) రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికునితోపాటు అనుబంధ కార్మికులకు అనుమతించాలని, నూలు సబ్సిడీ క్రింద కార్మికునికి అనుబంధ కార్మికులకు నగదు బదిలీ ద్వారా ప్రతీ నెల 3000/ రూపాయలు వారి బ్యాంక్ ఖాతల్లో జమ చేయాలని,, ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రక్షణకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిధులు తక్కువగా కేటాయించిదని, ఈ బడ్జెట్ సరిచేసి 2000 కోట్లు కేటాయించే విధంగా చర్యలు కోరారు. చేనేత కార్మికుల వివిధ సమస్యలపై డి.ఓ కు వినతిపత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టి కి తీసుకపోయి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు, జెల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.








## ఆడ కూతురుకి పెళ్ళికానుక అందజేసిన గుర్రం లక్ష్మారెడ్డి

**వలిగొండ, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన నోముల మంగమ్మ రాములు యొక్క కుమార్తె వాణి రాజు ల వివాహం శుక్రవారం మండల పరిధిలోని అరూరు గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జరగగా వివాహ వేడుకకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి ఆడకూతురు పెళ్లి కానుకగా 10 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ధర్మకర్త కందుల శ్రీను,సిరికొండ జహంగీర్, నోముల శేఖర్ యాదవ్, చెవ్వ బిక్షపతి, నోముల ప్రవీణ్, కొమ్ము రాజు, బాలరాజు, సుంకరి నరసింహ, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందగా



మృతుడి కుటుంబ సభ్యులను ఏజేఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు పరామర్శించి ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సమకూర్చిన 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి విరాళం అందజేత

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ఆవాస గ్రామమైన జటంగి బావిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి విగ్రహ దాతగా జిల్లా



మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ్మా రెడ్డి శుక్రవారం నాడు 71000 రూ...ఆలయ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకుల సాంప్రదాయాలకు ప్రతిగగా దేవాలయాలు ఉండేవని అన్నారు. మల్లికార్జున స్వామి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, బా.రా.స మండల, పట్టణ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, జంగశ్రీను , మాజీ రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు సోంమల్లు, మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, గ్రామస్తులు ,ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ ,భాస్కర్, రవికుమార్, సంతోష్ ,సోమన్న తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


తేదీ : 25/04/2025, శుక్రవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 19,97,923/-**

**శ్రీ స్వామి వారికి 1980 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 99,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,28,400/- |
| కైంకర్యములు | - | 1900/- |
| సుప్రభాతం. | - | 3,000/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,13,100/- |
| వ్రతాలు | - | 1,20,800/- |
| వాహన పూజలు | - | 9,800/- |
| VIP దర్శనం | - | 2,10,000/- |
| ప్రచారశాఖ | - | 21,400/- |
| పాతగుట్ట | - | 18,830/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,43,500/- |
| యాదఋషి నిలయం | - | 1,02,716/- |
| సువర్ణ పుష్పార్చన | - | 48,716/- |
| శివాలయం | - | 8,500/- |
| శాశ్వత పూజలు. | - | 15,000/- |
| పుష్కరణి | - | 900/- |
| ప్రసాదవిక్రయం | - | 7,01,610/- |
| లాకర్స్ | - | Nill |
| అన్నదానం | - | 1,10,751/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 40,000/- |
| ఇతరములు | - | Nill |








## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

**రామన్నపేట, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది .పార్టీలో చేరిన వారు కన్నెబోయిన సత్తయ్య ,బెల్లీ లింగయ్య కన్నెబోయిన లింగయ్య, గుండెబోయిన నరసింహ ,కన్నెబోయిన సైదులు ,ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి ,మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ సంతోష్ చారి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులిగిల్ల పరమేష్ ,మాజీ అధ్యక్షుడు గొలుసుల సత్తి, నాయకులు భోగ భద్రయ్య, వలిగొండ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభను జయప్రదం చేయాలి



**వలిగొండ, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 27న వరంగల్ లోని ఎలుకతుర్తి లో జరుగు బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ రజితోత్సవ మహాసభకు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలి వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## సర్వేల్ శ్రీశ్రీశ్రీ బొడ్రాయి నాభిశీల తృతీయ వార్షికోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి

**నారాయణపురం,ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల) తృతీయ వార్షికోత్సవ మహో త్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మన ప్రియతమ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి శాల్వాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, భాస్కర్ నరసింహ, ఎల్లంకి చంద్రయ్య గౌడ్, బాజా అంజయ్య, వెనుముల శంకర్ రెడ్డి, షేక్ షబ్బీర్ ,శ్రీరామోజు






హరికుమార్ చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం, బోయ నరసింహ, బొల్లమల్ల సత్యనారాయణ, పగిళ్ల కృష్ణ ,చిలుకరాజు విజయ్ ,వీరమల్ల వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

**గట్టుప్పల, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** గటప్పల మండల కేంద్రనికి చెందిన చేనేత కార్మికుడు బొల్లా రామచంద్రం అనారోగ్య రీత్యా రెండు కిడ్నీలు కోల్పోయాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారి పరిస్థితి తెలుసుకోని వెంటనే స్పందించి



వైద్యం ఖర్చుల కోసం చేనేత పారిశ్రామికవేత్త గజం నరేందర్ 20.000 తోటి చేనేత కార్మికులు 13500 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

గజం నరేందర్, శ్రీనివాస్ అంజయ్య ఆనంద్ వెంకటేశం మల్లేశం నర్సింహ మధు వెంకటేశం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు



### జమ్మూ కాశ్మీర్ మృతులకు నివాళి
## ప్రజాభారతి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**మోత్కూరు : ఏప్రిల్ 25 ( వార్త వేదిక సూర్య):**
ఇటీవల జమ్ము కాశ్మీర్ లోని పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత మతోన్మాద ఉగ్రవాదులు దారుణంగా హత్య చేయడాన్ని యావత్ దేశంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ప్రజాభారతి అధ్యక్షుడు దేవినేని అరవింద రాయుడు పిలుపునిచ్చారు.

శుక్రవారం సాయంత్రం మోత్కూరు మహాత్మాగాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజాభారతి సాహితీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో పర్యటనకు వచ్చిన అమాయక ప్రజలపై ఉగ్ర వాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి గుమ్మడిల్లి వెంకన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటాచారి దర్శనం వెంకన్న , గాదె వెంకటేశ్వర్లు స్థానిక ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ మన్నెం అంజయ్య తొర్ర ఉప్పలయ్య ,, వారాల యాదగిరి సజ్జనం మనోహర్ కోమటి మత్స్య గిరి, ఎస్.ఎన్ చారి, బయ్యని వెంకటేశ్వర్లు ,ఆవుల సైదులు ,కూరెల్ల యాకస్వామి,చేపూరి అనిల్ ,వేమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావాల్సిన సమాన హక్కుల, స్వేచ్ఛను ,అవమాన పరుస్తూ ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని,




పరిపాలిస్తున్న భా.జ.పా ప్రభుత్వపై ప్రజలు తిరగబడాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ఆధ్వర్యంలో మండలంలోని పనకబండ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంలో అనిల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన రాజ్యాంగం లోని ఆర్టికల్స్ ను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పనకబండ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు బత్తిని ధర్మయ్య మాజీ సర్పంచ్ సూదగాని పాండు., బత్తిని పెద్ద గోపాల్ ముక్కాముల సోమేశ్ ,లోతుకుంట గిరి, ఓర్సు శ్రీను, రాపోలు ఆంజయ్య, వడ్డేపల్లి జగన్ , వడ్డేపల్లి మత్స్య గిరి, బత్తిని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ బొడ్రాయి(నాభిశీల) వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నారాయణపురం,ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో జరిగిన నాభిశీల బొడ్రాయి వార్షికోత్స వాలకు గురువారం రోజున మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని. దేవాలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ నాభిశీల బొడ్రాయి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వారిని స్థానిక నాయకులు ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెనుముల శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలక రాజు, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, ఎల్లంకి చంద్రయ్య గౌడ్,బాజా అంజయ్య,బొల్లమల్ల సత్యనారాయణ, బోయ నరసింహ,చిలకరాజు విజయ్, వీరమల్ల వినోద్, సుర్వి గోపీనాథ్, ఎల్లంకి సాయి,ఎస్.కె ఎజాస్, గ్రామ ప్రజలు యువకులు నాయకులు వివిధ పార్టీల హోదాలలో ప్రజాప్రతినిధులు తదితరు పాల్గొన్నారు.







### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
## క్రొవ్వొత్తుల ర్యాలీ

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
జమ్మూకాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చి చంపడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు.

28 మంది అమాయక ప్రజలపై కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపు నర్సింహ్మా, పురుగుల యాదగిరి, పల్లపు సమ్మయ్య , మహమ్మద్ మజీద్, ,పోలినేని ఆనందమ్మ స్వామి రాయుడు, పాలోజు శేఖర్ ,మెంట నగేష్, బుర్ర యాదయ్య,,పందుల సురేష్, ,లోడే రాజు ,బుర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య
**-ఎండి అఖిల్ పాషా**

**వలిగొండ, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రముకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు, ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా, ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్,ఎండి షనూర్, సమీ యుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్, ఆజం, ఆరిఫ్, జాహేద్, ఆబ్బు,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసిన పోలీసులు..

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని శ్రీకాంతాచారి (చెరువు కట్ట) చౌరస్తా వద్ద రామన్నపేట సి.ఐ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా వాహన



దారుల లైసెన్స్ , ఇన్సూరెన్స్ , హెల్మెంట్,, డ్రగ్స్ మొదలైన వాటిపైన ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు ఇన్సూరెన్స్, లైసెన్సులు, హెల్మెంట్ లేని వాహనదారులకు పోలీసులు జరిమానాను విధించారు. ఈ సందర్భంగా సి.ఐ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా ,వాహనాలను నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి వాహన దారునికి లైసెన్స్ కలిగి ఉండాల నన్నారు. హెల్మెంట్ లేకుండా ప్రయాణించవద్దని, ప్రతి వాహనధారుడు లైసెన్స్, ఇన్సూరెన్స్ , వాహనాలకు సంభందించిన అన్ని పత్రాలను అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ.దొమ్మేటి నాగరాజు, ఏ.ఎస్.ఐ.వెంకన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా కాసర్ల లక్ష్మయ్య

**మోత్కూరు, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో శుక్రవారం నాడు ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా కాసర్ల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పోతార బోయిన కృష్ణ, ఉపాధ్యక్షుడిగా జిట్టా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా బుంగ పరమేశు లు నియమితులయ్యారు. అనంతరం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన కాసర్ల లక్ష్మయ్య మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాక్టర్ యూనియన్ బలోపేతా నికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము

**నారాయణపురం,ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని మండలం సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క రాధిక - స్వామి వారి కుమారులకు పెద్ద కుమారుడు సోమేశ్వర్, చిన్న కుమారుడు చిత్ర తేజ్ లకు





బి.జె.ఆర్ గార్డెన్‌లో నూతన పట్టు వస్త్రాలను కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుక్క రాధిక-స్వామి కుమారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సర్వేల్ కాంగ్రెస్ యువ నాయకులు, వివిధ పార్టీల నుండి హాజరైన నాయకులు, గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, సిపిఎం నాయకులు..**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్, సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ కోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు, పార్టీలో కొత్త, పాత తేడ లేకుండా అందరిని సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు..

## జయలక్ష్మీ ఆటో మొబైల్స్ షాపును ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన జయలక్ష్మీ ఆటో మొబైల్స్ షాపును నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ప్రారంభించి షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## పలువురికి ఎల్ ఓ సి అందజేత

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్స్ చికిత్స పొందుతున్న, నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోల్ గ్రామానికి చెందిన బైరోజు మహలక్ష్మీ కి ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్



ఓ సి) ద్వారా మంజూరైన 2 లక్షలు రూపాయల కాపీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. అనంతరం అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న నార్కెట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన ఓర్సు పల్లయ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూర్కెన 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి కాపీ ని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉద్యమ తరగతులను జయప్రదం చేయండి

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులకు, మండలాల ప్రధాన బాధ్యులకు, ముఖ్య కార్యకర్తలకు 2025 ఏప్రిల్ 26, 27 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ క్లాక్ టవర్ సెంటర్ లో గల స్టే ఇన్' కాన్ఫరెన్స్ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న, జిల్లా ఉద్యమ తరగతులను జయప్రదం చేయాలని, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యకర్త నిరంతరం అధ్యయన శీలిగా ఉంటూ సామాజిక,



రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై పట్టు సాధించాలి. వీటితోపాటు ఉపాధ్యాయ వృత్తికి అవసరమైన సర్వీసు నిబంధనలు, సెలవు నిబంధనలను తెలుసుకోవాలి. ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కావలసిన మేధోపరమైన ఆలోచన అలవర్చుకోవడానికి, కార్యకర్తల చైతన్యాన్ని పెంచుకునేందుకు ఈ తరగతులు దోహదం చేస్తాయి. మండలాల ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్స్ (మొదటి ఐదుగురు), జిల్లా కమిటీ సభ్యులు, వివిధ సబ్ కమిటీల కన్వీనర్లు, మండలాల్లోని ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా రెండు రోజులపాటు జరిగే జిల్లా ఉద్యమ తరగతుల్లో పాల్గొనాలి. మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే ఏ ఉద్యమమైనా విజయవంతం అవుతుంది. ఈ ఉద్యమ తరగతుల్లో మహిళల భాగస్వామ్య ప్రాధాన్యతను గుర్తించి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలి, చైతన్యవంతమైన ఉపాధ్యాయులే చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించగలరు. ఈ ఉద్యమ తరగతుల బోధనకు బోధకులుగా రాష్ట్ర బాధ్యులు హాజరవుతారు. కావున టియస్ యూటీఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశంలు కోరారు.

# 139వ మేడే వారోత్సవాలను అరుణ పతాకాలను ఎగురవేస్తూ వాడవాడిలా జరపండి

**- ఐఎఫ్‌టియు పిలుపు.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 .(వార్త వేదిక సూర్య):** చికాగో కార్మిక పోరాట అమరవీరుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గం తమ హక్కులు, సౌకర్యాలు కోసం, వేతనాల పెరుగుదల, కనీస జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని కార్మిక వర్గం బలమైన పోరాటాలను నిర్వహించాలని ఐఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ అన్నారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)139 వ మే డే వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు బొంగరాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం మెరుగైన సౌకర్యాల కోసం పని దినాల, గంటల తగ్గింపు కోసం కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోడీ ప్రభుత్వం కార్పోరేట్, పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దుయ్యబట్టారు. కార్పొరేట్ సంస్థలైన ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టి, జిందాల్, ఆదాని, అంబానీ సంస్థలు లాంటి వారు కార్మికుల శ్రమను దోచుకోవడానికి రోజుకు 12 లేదా 13 గంటలు పనిచేయాలని, చేయించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడం ను తీవ్రంగా వ్యతిరేకించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా చేసి, ఆధునిక టెక్నాలజీ ఏ ఐ తో కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేస్తూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ, కనీస వేతనాలను అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం




సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రతి కార్మికుడి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలి, ఆటో డ్రైవర్లకు, గిగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోటారంగ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల దాటిన పర్మనెంట్ ఉద్యోగం కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని చెప్పి, స్మార్ట్ సిటీ,డిజిటల్ ఇండియా, జన్ ధన్ యోజన, మేకిన్ ఇన్ ఇండియా లాంటి కొత్త కొత్త పేర్లు చెప్పి ఒక్కొక్క ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు.

అడవుల నుండి ఆదివాసీ,గిరిజనులను గెంటివేస్తూ అటవీ సంపదను విదేశీ, స్వదేశీ బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టుటకు తీవ్ర ప్రయత్నాలు మోడీ అమిత్ షా లు కొనసాగిస్తూ అర్బన్ నక్సలైట్లు పేరుతో ఆదివాసి గిరిజనులను కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగించడం లేదని, ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో కార్పొరేట్ల ప్రభుత్వమే పాలన కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు రావుల వీరేష్, కత్తుల చంద్రశేఖర్, జానపాటి శంకర్, చింతల వెంకట రమణ, గంగనబోయిన వీరాంజనేయులు, పొట్లపల్లి రామకృష్ణ, బొమ్మపాల అశోక్, అద్దంకి ఆంజనేయులు, రావుల గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక బహుజన చక్రవర్తి ,సబ్బండ వర్గాల ఆత్మగౌరవ స్పూర్తిగా నిలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. రాచరిక నిరంకుశ పాలనలో ధ్వంశమవుతున్న సామాన్యుల జీవితాలను చూసి సహించలేక, కరువు నుండి కత్తి పట్టిన పాపన్న పోరాటాలు చరిత్రకు ఎక్కలేదు. దూల్మిట్ట శాసనం, జె ఎ బోలీ, రిచర్డ్ ఈటన్ ప్రకారం పాపన్న గౌడ్ జనగామ జిల్లాలో ఖిలా షాపూర్ గ్రామంలో జన్మించాడు. ఈ సమయంలో గోల్కొండ రాజు కుతుబ్షాహీలు అతని తండ్రి ధర్మన్న గౌడ్ గ్రామ పెద్ద దొరల చేతుల్లో చనిపోయాడు. పాపన్న తల్లి సర్వమ్మ చేతిలో పెరిగి పెద్దయ్యాక గీత వృత్తి ఎంచుకున్న క్రమంలో ఆ రోజుల్లో దొరలు, జమీందారులు పన్నుల రూపంలో అన్నగారిన వర్గాలను



దోపిడీ చేస్తున్న క్రమాన్ని గమనిస్తున్న పాపన్న కులవృత్తిలో చేసే పోరాటమే దోపిడీ చేసే పాలకులపై చేయాలనుకున్నాడు. ఒకరోజు తన స్నేహితుడి దగ్గర కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా తురిష్క సైనికుడు కాలుతో తన్న పోయాడు దాంతో పాపన్న కోపంతో ఆ సైనికుని చంపేశాడు. ఇక్కడ నుండి పాపన్న అన్ని కులాలకు చెందిన వ్యక్తులను సైన్యంలో చేర్చుకొని 12 మందితో 12 వేల సైన్యాన్ని సమీకరించుకొని , భువనగిరి కోట, వరంగల్, తాటికొండ, వేములకొండ, కొలనుపాక చేర్యాల హుజురాబాద్ నుండి హుస్నాబాద్ వరకు పరిపాలన విస్తరించాడు ఈ క్రమంలో పేదలు ఎదుర్కొనే కష్టాలకు ఎదురు నిలబడ్డాడు. మొగల్ సైన్యంలో రాటుతేలిన కాసిం ఖాన్, రుస్తుందిలా?న్ లాంటి సైనిక అధికారులను భయపెట్టాడు. 1709 లో పాపన్న గోల్కొండ రాజు అయ్యుండు కల్లు గీసే స్థాయి నుండి రాజ్యాన్ని ఏలే స్థాయికి ఎదిగిన వీరుడు. పాపన్నలాంటి గొప్ప వీరుని ముందు నుండి ఎదుర్కోలేక వెన్నుపోటు ద్వారా చంపేశారు కానీ ఆయన నింపిన ధైర్యాన్ని ప్రజల్లో పోగొట్టలేకపోయారు. బహుజన వాదం అనేది నేడు పుట్టింది కాదు 350 సంవత్సరాల క్రితమే పాపన్న బీజాలు వేశాడు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం 2014 తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర చరిత్రలో సముచిత స్థానం లభిస్తుంది. పాపన్న జయంతి కోసం 2022లో గవర్నమెంట్ జీవో కూడా తెచ్చింది 75 ఆజాద్ కా అమృత్ మహోత్సవ లో పోస్టల్ కవర్ ప్రచురించారు అలాంటి గొప్ప వీరుడి విగ్రహం ట్యాంకుబండ్ మీద ప్రతిష్టించాలి, ఆయన పుట్టిన జనగామా జిల్లాను సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలి అక్కడ పాపన్న మ్యూజియం కూడా ఏర్పాటు చేయాలి.

# మేడే వాడ వాడల ఘనంగా నిర్వహించాలి : సీపీఎం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నల్గొండ పట్టణంలో వివిధ వార్డులలో ఎర్రజెండాలు ఎగురవేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం సిపిఎం నల్గొండ పట్టణ విస్తృత సమావేశం సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పని విధానం కోసం, కార్మిక హక్కుల కోసం జరిగిన మహత్తరమైన పోరాటం అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించిందని అన్నారు. నేటి పాలకులు కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న బిజెపి విధానాలపై రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా నల్గొండ పట్టణంలో వివిధ వార్డులలో సిపిఎం ఎర్ర జెండాలు ఎగురవేసి ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.

పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె




నరసింహ, గుండాల నరేష్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, సలివోజు సైదాచారి మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రయ్య, కారంపూడి రాము,పాలది కార్తీక్, సర్దార్ అలీ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదే నరసింహ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే పూలే అంబేద్కర్ జాతరను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం పూలే అంబేద్కర్ జన జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లు కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ కేంద్రంలోని పెద్ద బండ సెంటర్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు , గాదె నరసింహ మాట్లాడుతూదళితులపై జరుగుతున్న దాడులు వివక్షతలను ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూ శక్తివంచన లేకుండా కెవిపిఎస్ పోరాటాలను నిర్వహిస్తుందని అదే క్రమంలో మహనీయులు అందించినటువంటి స్ఫూర్తిని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆధిపత్య వర్గాలు పాలకులు పెంచి



పోషిస్తున్నటువంటి వివక్షతలను సేదించడానికి కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చివరస్తాలో సాయంత్రం నాలుగు గంటలకు పూలే అంబేద్కర్ జన జాతరను నిర్వహిస్తున్నామని అన్నారు ఈ యొక్క జన జాతరకు వక్తలుగా ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీరాం కాసిం గారు బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య ఎంజి యూనివర్సిటీ తెలుగు అధ్యాపకురాలు అనిత తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని దీనితోపాటు ఆటపాట మాట కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతున్నది కాబట్టి ప్రజలందరూ నల్లగొండ పట్టణంలో ఉన్న ప్రజలందరూ అంబేద్కర్ వాదులు ప్రజాసంఘాల వాదులు సామాజికవేత్తలు మేధావులు ప్రముఖులు, సామాజికవేత్తలు కళాకారులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్ పట్టణ అధ్యక్షులు కోట సైదులు తెలకలపల్లి శ్రీను , %ఖ% సామాజిక కార్యకర్త బొజ్జ సైదులు, మారయ్య నోముల యాదయ్య చింత ఎల్లయ్య, కత్తుల శ్రీనుగాదె.నర్సింహ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను ఏరివేయాలి

**- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**పహల్గం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు**

**క్లాక్ టవర్ సెంటర్లో క్యాండిల్ ర్యాలీ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై అమానుషంగా కాల్పులు జరిపి 26 మంది మృతికి కారణమైన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు.

పహల్గం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకులపై కాలుపులు జరపడం అమానుష చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తీవ్రంగా ఖండించారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించాలని కోరారు.

పహల్గం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్రం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు దుబ్బరూప, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, పలువురు కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# 139వ మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య):** కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి, వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను జరపాలని, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా నాయకుడు గంగనబోయిన వీరాంజనేయులు పిలుపునిచ్చారు. కట్టంగూరు మండలం పరిధిలోని మునుకుంట్ల గ్రామంలో 139 వ మేడే పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ.. కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని, అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు




నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార బోతునందున కార్మిక వర్గం కలుడు కట్టుగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీ కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజన ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.దేశ సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీ లు,మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు చిలుమల వెంకన్న, నాగరాజు, సత్తి, కృష్ణ, గణేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టిజన్ ఫెస్టివల్లో సన్మానం పొందిన కృష్ణమూర్తి

**చౌటుప్పల్,ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఫ్ డి డి ఐ అకాడమిక్ ఫెస్టివల్‌లో భారతీయ ప్రాచీన సంప్రదాయ కళ బాతిక్‌ను చౌటుప్పల్ మండలం మల్కాపురంలోని మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకుడు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి గురువారం ప్రదర్శించారు. సందర్శకులకు బాతిక్ కళ గొప్పతనం గురించి ఆయన వివరించారు. సందర్శకులకు బాతిక్ పద్ధతిలో వస్త్రాలపై ప్రింటింగ్ చేయడాన్ని ఆయన నేర్పించారు. ఈ ఉత్సవం ముగింపు కార్యక్రమంలో కృష్ణమూర్తిని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎన్ తేజ్ లోహిత్ రెడ్డి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ కోర్టు విధులు బహిష్కరణ, న్యాయవాదుల ప్రదర్శన

**చౌటుప్పల్, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పహల్గాం లోని బైసారన్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన ప్రదర్శన చేశారు. బార్ అసోసియేషన్ హాల్లో సమావేశం నిర్వహించి దాడిలో చనిపోయిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు



మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, జాయింట్ సెక్రెటరీ పల్లె స్వాతి, కోశాధికారి జెల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, మహిళా రిప్రజెంటీటివ్ నకిరేకంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాష, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, మక్తాల నరసింహ, పాల పరమేష్, చామట్ల జంగయ్య, గర్దాసు రాఘవేందర్, పిట్టల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖయ్యూం పాషను సన్మానించిన మాజీ ప్రజా ప్రతినిధులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ కోర్ట్ బార్ సోసియేషన్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన ఎండి ఖయ్యూం పాషాను శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల



శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు మరెన్నో పదవులు అవరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండా హిమబిందు అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, మాజీ ఉపసర్పంచ్ అన్నెమోని గోవిందు, ఉష్కగులరమేష్, మోగుదాల రాకేష్, బత్తుల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వరంగల్ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 25 (వార్తా వేదిక సూర్య )**
బిఆర్ఎస్ పార్టీ వరంగల్ రజితోత్సవ బహిరంగ సభను.. విజయవంతం చేయాలని కోరుతూ.. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. నల్లగొండ పట్టణ కమిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట పానగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జెండా ఊపి.. కంచర్ల భూపాల్ రెడ్డి బైక్ ర్యాలీ ప్రారంభించారు.. ఈ బైక్ ర్యాలీలో.. పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.. పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా... నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ రామగిరి, ప్రకాశం బజారు, దేవరకొండ రోడ్ పాత బస్తి మీదుగా గడియారం సెంటర్ వరకు సాగింది, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్.. మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి , సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్ వింజమూరు లక్ష్మణ్, పెరికే యాదయ్య కంకణాల వెంకటరెడ్డి పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చౌటుప్పల్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తి ర్యాలీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
కాశ్మీర్లోని పహాల్గామ్ లో ఇస్లామిక్ ఉగ్రవాదులు ఆర్మీ యూనిఫాంలో వచ్చి 27 మంది టూరిస్టులను కిరాతకంగా కాల్చి చంపిన ఘటన దేశంలో ప్రతి ఒక్కరిని దిగ్భ్రాంతికి గురి చేసింది.
ఈ ఘటనను ఖండిస్తూ చౌటుప్పల్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యర్యం లో ఇది అత్యంత పిరికిపంద చర్య అని, అమాయకులైన హిందూ సందర్శకులని కాల్చి చంపడం ప్రతి ఒక్కరినీ కలిసి వేసింది అని ఈ చర్యను ప్రతి ఒక్కరు ఖండించవలసిందిగా కోరుతున్నాం అని తెలియజేశారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**- ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి షబ్బరుద్దీన్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
కాశ్మీర్ లోని పహల్గంలో మంగళవారం మారు పోలీస్ వేశంలో వచ్చి, విచక్షణ రహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా



ఉగ్రవాదులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఎంఐఎం మందమర్రి పట్టణ అధ్యక్షుడు ఎండి షబ్బరుద్దీన్, ఇమాం అజాం ఆలీ, మసీదు కమిటీ అధ్యక్షుడు గులాం మొహిద్దీన్ లు డిమాండ్ చేశారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని అస్రా మజీద్ లో ఎంఐఎం, మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే ఉగ్రవాదుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, దేశవ్యాప్తంగా పౌరులందరూ ఈ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.




## ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన ర్యాలీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రమూకల దాడిని తీవ్రంగా ఖండిస్తు చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో శుక్రవారం ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు నిరసన ప్రదర్శన చేశారు. అమరులకు మద్దతుగా పలు నినాదాలు చేస్తూ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ ను మతం ముసుగులో దాడి చేయడం సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ఆక్స్‌ఫర్డ్ కరిక్యులమ్ నూతన విద్యా విధానమ్**

**చైర్మన్ కుల్చారం జయపాల్ రెడ్డి**

**హయత్ నగర్ ఎల్బీనగర్ (వార్తా వేదిక సూర్య):**
ఎప్రిల్ 25 హయతి నగర్ పరిధిలోని భాగ్యలత సాయి నగర్ కమ్యూనిటి హాల్‌లో చైర్మన్ కుల్చారం జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా






నిర్వహించారు మౌంటేల్లి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల విద్యా సంవత్సరం 2024-25 ఆకాడమి. ముగింపు సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో సి బి ఎస్ ఇ సెల్బస్ ను. బోధించడం జరుగుతుందనీ. మా పాఠశాల లో క్రమశిక్షణ,ఉన్నత విద్య, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తాం అని వారన్నారు ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పాదయాత్ర మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఈనెల 28న చలో కలెక్టరేట్**

**సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పిలుపు**

**తుర్కపల్లి, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కేంద్రంలో నీ తెలుగు తల్లి విగ్రహం వద్ద కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న జరిగే సిపిఎం పార్టీ పాదయాత్ర సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయ0 నుండి పెద్ద ఎత్తున మహాధర్నను కలెక్టరేట్ ముందు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. పాలకులు మారుతున్నారు కానీ పాలనా తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టవలసిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా ఉన్నదని బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని ప్రజా ఆందోళనల వల్ల మంజూరైన ధర్మారెడ్డి పల్లి పిల్లాయి పల్లి పునాది గాని కాల్వ పనులు ఎంత కాలానికి పూర్తి అవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు





కాలువలు తవ్వి ఏళ్లు గడిచిన నీళ్లు ఎందుకు పారడం లేదని షామీర్పేట ను రిజర్వాయర్ చేసి బొమ్మలరామారం తుర్కపల్లి భువనగిరి ప్రాంతాలకు నీరిస్తామని ఏళ్ల తరబడి పోరాడిన పాలకులను ఏమని సంబోధించాలని పెండింగ్ సమస్యలు కారణం నిర్లక్ష్యమేనని అన్నారు జిల్లాలో పలుచోట్ల భూ సమస్యలు ఉన్నాయని గత 10 సంఏరాలుగా ఏ ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వలేదు ఇంటి స్థలాల కోసం ప్రజలు ఆందోళనల బాట పడితే సానుకూలంగా వివరించకుండా పోలీసుల బెదిరింపులు అరెస్టులు చేస్తున్నారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అతీగతి లేక మూలుగుచున్నవని కొన్ని గ్రామాల్లో రేషన్ షాపులకు దూరంగా వెళ్లలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలలో లింకు రోడ్లు అంతర్గత రోడ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లాలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని సిపిఎం పార్టీ పిలుపు అందుకొని ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహా దర్నాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య ఆవుల కలమ్మ త్తుటి వెంకటేష్ కోట నాగరాజు లక్ష్మి సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం రుక్నాదం గోల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## "జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, ఏప్రిల్ 25 (వార్త వేదిక సూర్య):**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులను ఆయన



పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు మూడు నెలల బిల్లులు పెండింగ్లో ఉండడం వల్ల ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు గ్రామాల్లో పనులను గుర్తించి పని అడిగిన ప్రతి ఒక్కరికి ప్రతిరోజు పని కల్పించాలని, ఉపాధి హామీ కూలీలు పనిచేసే చోట నీడ, నీళ్లు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పించాలని, పనిముట్లు ( గడ్డపార, పార తట్టలు ) వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వరంగల్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు రాము యాదవ్ పిలుపు

**మైలర్‌దేవ్‌పల్లి 25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాము యాదవ్, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు. డివిజన్ నుండి



భారీగా ప్రజలను తరలించే బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు.
తెలంగాణ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందని, ఇతర రాజకీయ పార్టీలు తమ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నా, బీఆర్ఎస్ మాత్రం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. 25 ఏళ్ల విజయయాత్రలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, బీఆర్ఎస్ రాష్ట్రంలో అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందన్నది ప్రతి కార్యకర్తకు గర్వకారణమని రాము యాదవ్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు.

## పహాల్గం దాడికి నిరసనగా రాజేంద్రనగర్‌లో క్యాండిల్ ర్యాలీ - అమరులకు నివాళి

**గండిపేట్ ,25 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
గత రెండు రోజుల క్రితం కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో జరిగిన దారుణ దాడికి నిరసనగా, అమరులైన భారతీయ పౌరులకు నివాళులర్పించే క్రమంలో నేడు సాయంత్రం 5:30 గంటలకు రాజేంద్రనగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మరియు సాధారణ పౌరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. దేశానికి సేవలందించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికై మౌనంగా దీపం వెలిగించారు. ఈ క్యాండిల్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించినవారు. ఈ కార్యక్రమంలో వర్రీ లలిత్, గౌడుగు సంజీవ్, బలరాజు, ముడుమాల శ్రీకాంత్, ఏర్పుల కుమార్, ఉమామహేశ్వరి, అనిత, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంకటేష్ , డాక్టర్ అమరేందర్ , జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడ సూర్యం, దాసరి రమేష్, మంగళారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# స్పందించడం సరే... మరి చేయూతనివ్వరా?

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశాన్ని శోకసంద్రంలో ముంచింది. అనంత్‌నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో విహరిస్తున్న పర్యాటకులపై ఉగ్రవాదులు విచాక్షణరహితంగా దాడి చేశారు. ఈ దారుణ ఘటనలో ఇప్పటి వరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా ఈ దాడిపై నిరసనలు వ్యక్తం అవుతున్న తరుణంలో దాడికి పాల్పడిన వారిని వదలిపెట్టొద్దు అంటూ డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తెలుగు చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు సైతం సోషల్ మీడియా వేదికగా విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మెగాస్టార్ చిరంజీవి, జూనియర్ ఎన్‌టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, మంచు విష్ణు, మంచు మనోజ్, నాని సహా పలువురు నటులు రియాక్ట్ అయ్యారు. పహల్గాంలో 28 మంది అమాయక పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైందని చిరంజీవి ట్వీట్ చేశారు. ఇది క్షమించరాని క్రూరమైన చర్యగా అభివర్ణించారు. మరణించిన వారి కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

అలానే పహల్గాం దాడిలో మృతిచెందిన వారి కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలి. శాంతి, న్యాయం కోసం ప్రార్థిస్తున్నా" అని తారక్ రాసుకొచ్చారు. పహల్గాంలో జరిగిన పిరికి దాడి హృదయ విదారకం. తమవారిని కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇలాంటి సమయంలో మనం మరింత బలంగా నిలబడాలి. ఈ దుఃఖ సమయంలో ఐక్యంగా, స్ఫూర్తితో ఉండాలి. ఉగ్రవాదం మనల్ని ఎప్పటికీ విభజించలేదు. జై హింద్" అని మంచు విష్ణు ట్వీట్ చేశారు.

ఇక ఇదిలా ఉంటే ఇలా సోషల్ మీడియాద్వారా కన్నీరు కార్చడం వరకేనా వీళ్ళ బాధ్యత. వీళ్ళు అలా.. వాళ్ళు ఇలా... అంటూ సంతాపాలు తెలియజేయడం తప్ప బాధిత కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము. వారికి ఎంతోకొంత మా నుంచి చేయూత లభిస్తుంది. ఆర్థికంగా వారిని ఆదుకుంటాం లాంటి మాటలేమీ లేవా... అంటే వీరికి బాధ్యత లేదా. భారతదేశ పౌరులుగా వీరికి సంబంధం లేదా. సహాయం అనేసరికి కేవలం ప్రభుత్వం మాత్రమే చేయాలా. సినిమాలు తీస్తూ కోట్ల రూపాయలు రెమ్యూనరేషన్ తీసుకునే వీరికి ఇటువంటి చిన్న చిన్న విషయాలు కూడా తెలియవా. సీనియర్ హీరో చిరంజీవి దగ్గర నుంచి యంగ్ హీరో నాని, బన్నీ వరకు కేవలం స్పందించడం మాత్రమే వీరి పనా.. అని సోషల్ మీడియాలో కొన్ని ప్రశ్నలు వెలువడుతున్నాయి. ఈ కాల్పుల్లో ఎంతో మంది తమ తండ్రిని పోగొట్టుకున్న చిన్నారులు ఉన్నారు. భర్తను పోగొట్టుకుని ఎటువంటి ఆసరాలేని మహిళలు కూడా ఉన్నారు. చెట్టు అంత ఎదిగి చేతికి వచ్చిన కొడుకులు ఉన్నారు మరి ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటి. వీరందరికి కేవలం ప్రభుత్వం మాత్రమే అండగా నిలవాలా వీరెవ్వరూ ఎటువంటి సాయం చేయరా? కేవలం హీరోలు మాత్రమే హీరోయిన్లు కూడా రెమ్యూనరేషన్ విషయంలో ఏమీ ఎక్కడ ఈ మధ్య కాలంలో తగ్గడం లేదు. హీరోలన్నా అడపా.. దడపా ఏదో ఒక విషయంలో సాయం చేయడానికి ముందుకు వస్తారు కానీ. హీరోయిన్లయితే అసలు ముందుకే రారు. వచ్చిన దాఖలాలు కూడా ఎక్కడా గతంలో కనిపించలేదు. ఎక్కడో కొంతమంది హీరోయిన్లు ఏదో ఒకరు ఇద్దరు పిల్లలను ఎడాప్ట్ చేసుకుని వారి బాగోగులు చూడడం లాంటివి విన్నాంకానీ పూర్తిగా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వారు స్పందించింది లేదు.


# 'కల్కి 2' మొదలైతే రెండున్నరేళ్లు



'కల్కి 2' ఎప్పుడు పట్టాలెక్కుతుంది అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. అందుకు కారణం ప్రభాస్ బిజీ షెడ్యూల్ ఒకటైతే? 'కల్కి 2' భారీ స్పాన్ ఉన్న కథ కావడంతో? చిత్రీకరణకు ఎక్కువ సమయంపడుతుందన్నది మరో కారణం. మరి ఈ సినిమాకు మోక్షం ఎప్పుడు అంటే? ప్రభాస్-నాగ్ అశ్విన్ బలంగా సంక ల్పించినప్పుడే సాధ్యమవుతుంది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా? రెండు...మూడు సినిమాలకు సమానంగా ఉంటుందని నాగీ ధీమా వ్యక్తం చేసాడు.

అంటే ఒకేసారి రెండు..మూడు సినిమాలు కలిపి సాధిస్తే వచ్చే విజయం కల్కి 2 ఒక్క హిట్ తోనే సాధ్యమన్నది నాగీ ఉద్దేశం. తాజాగా నిర్మాణ వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం ఏంటంటే? కల్కి 2 షూటింగ్ రెండున్నరేళ్ల పాటు ఉంటుందంటున్నారు. సెట్స్ కి వెళ్లిన తర్వాత నిర్విరామంగా చిత్రీకరణ చేస్తే అంత సమయం పడుతుందంటున్నారు. మధ్యలో బ్రేక్ లు ఇస్తూ షూట్ చేస్తే అంతకు మించిన సమయం పడుతుందని చెబుతున్నారు. అలాగే ప్రభాస్ కూడా 'కల్కి 2' మొదలైతే గనుక మరో సినిమా షూటింగ్ చేసే సమయం కూడా ఉండదం టున్నారు. పూర్తిగా ఈ సినిమాకు బాండ్ అయిన పనిచేస్తే తప్ప రెండున్నరేళ్లలో పూర్తి చేయడం కష్టమం టున్నారు. రెండు న్నరేళ్లు గాక సీజీ వర్క్ కోసం అదనంగా ఎనిమిది నెలలు సమయం పడుతుందంటున్నారు. అందుకే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించడంలో జాప్యం జరుగుతుందంటున్నారు.

## నీకంత లేదు పుష్ప



నేషనల్ క్రష్ రష్మిక మందన గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఈ చిన్నది చలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి గుర్తింపు అందుకుంది. ఆ సినిమా అనంతరం ఈ చిన్నది బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసుకుంటూ తెలుగు సినీ ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా తన హవాను కొనసాగిస్తుంది. ఎంతోమంది స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గా చేసి అవకాశాలను అందుకుంది. ప్రస్తుతం ఈ చిన్న దానికి విపరీతంగా అవకాశాలు వస్తున్నాయి. రష్మిక తన నటనకు గాను ఎన్నో ఆవార్డులను సైతం సొంతం చేసుకుంది. ఇక రష్మిక రీసెంట్ గా నటించిన పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఈ సినిమా మంచి సక్సెస్ అందుకున్న నేపథ్యంలో పుష్ప సినిమాకు సీక్వెల్ గా పుష్ప-2 సినిమాను తీశారు. ఈ సినిమా అత్యంత ఎక్కువ కలెక్షన్లు సాధించిన సినిమాగా చరిత్రలో నిలిచిపోయింది. ఈ సినిమా చివర్లో పుష్ప-3 సినిమా కూడా ఉంటుందని దర్శకుడు హింట్ ఇచ్చారు. అయితే ఈ సినిమా షూటింగ్ ను వచ్చే సంవత్సరంలో ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లుగా సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కాగా పుష్ప-3 సినిమాలో రష్మిక పాత్ర చాలా తక్కువగా ఉంటుందట. పుష్ప-3లో అల్లు అర్జున్ చుట్టే సినిమా కథ తిరుగుతూ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. పుష్ప-1, పుష్ప-2లో ఈ అమ్మడు పాత్ర చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ పుష్ప-3లో మాత్రం తన పాత్ర కనీసం 15 నిమిషాలు కూడా ఉండదని సోషల్ మీడియా మాధ్యమాల్లో ఓ వార్తను వైరల్ చేస్తున్నారు. ఇందులో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియదు కానీ ఈ సినిమాకు సంబంధించి ఈ విషయం వైరల్ గా మారుతోంది.

## రాజశేఖర్ మరో ప్రయోగం



ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన హీరో రాజశేఖర్. యాంగ్రీ యంగ్‌మన్‌గా గుర్తింపు దక్కించుకుని స్టార్‌డం సొంతం చేసుకున్న రాజశేఖర్ దశాబ్ద కాలంగా ఆశించిన స్థాయిలో సక్సెస్‌లను అందుకోలేక పోతున్నాడు. సీనియర్ హీరోల్లో చాలా మంది సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టారు. వారి దారిలోనే రాజశేఖర్ సైతం సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాలని ప్రయత్నాలు చేసినా అది కూడా పెద్దగా వర్కౌట్ కాలేదు. నితిన్ హీరోగా నటించిన ఒక సినిమాలో రాజశేఖర్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా కనిపించాడు. అది ఫెయిల్ అయింది. సినిమా మాత్రమే ఫెయిల్ కాకుండా రాజశేఖర్ పోషించిన పాత్ర కూడా ఫెయిల్ కావడంతో ఆలోచనల్లో పడ్డట్లు తెలుస్తోంది. ఈ పదేళ్ల కాలంలో అడపా దడపా సినిమాలు చేస్తూ కెరీర్‌లో ముందుకు సాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ ఏ ఒక్కటి కూడా ఆయనకు హిట్ తెచ్చి పెట్టడం లేదు. దాంతో ఆయన సినిమాలు చేయక పోవడం మంచిది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అద్భుతమైన సినిమాలతో చిరంజీవి, బాలకృష్ణ వంటి స్టార్స్‌కి పోటీగా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి రాజశేఖర్ ఇప్పుడు మినిమం వసూళ్లు రాబట్టలేక పోతున్నాడు. అంతే కాకుండా ఆయనతో సినిమా అంటే రిస్క్ అని నిర్మాతలు భావించే స్థాయికి ఆయన క్రేజ్ పడిపోయింది. ఈమధ్య కాలంలో సినిమాలకు నాన్ థియేట్రికల్ రైట్స్ అత్యంత కీలకం. రాజశేఖర్ నటించిన సినిమాలకు నాన్ థియేట్రికల్ రైట్స్ దారుణంగా నమోదు అయ్యాయి. ఆ మధ్య ఒక సినిమాను కొనుగోలు చేసేందుకు ఏ ఒక్క ఓటీటీ కూడా ముందుకు రాలేదట. దాంతో రాజశేఖర్ కెరీర్ పరంగా తీవ్ర ఒడిదొడకులు ఎదుర్కొంటున్నారు. సొంతగా కొన్ని సినిమాలను చేస్తూ ఇంకా ఇండస్ట్రీలో ఉన్నాను అనిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. తాజాగా తమిళ్ మూవీని రీమేక్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. తమిళ్ హిట్ మూవీ లబ్బర్ పందును రీమేక్ చేసేందుకు గాను రైట్స్ కొనుగోలు చేశాడని తెలుస్తోంది. తన వయసుకు తగ్గ పాత్రను ఆ రీమేక్‌లో చేయబోతున్నాడు. పెళ్లి వయసుకు వచ్చిన కూతురు ఉన్న ఒక వ్యక్తికి క్రికెట్ అంటే చాలా ఇష్టం.. ఆ అమ్మాయిని ఇష్టపడే కుర్రాడికి కూడా క్రికెట్ అంటే చాలా ఇష్టం. ప్రేమ కథతో పాటు, క్రికెట్ నేపథ్యంలో సాగే లబ్బర్ పందుకి తమిళనాట మంచి ఆధరణ దక్కింది. అందుకే తెలుగులో దీన్ని రీమేక్ చేస్తే బాగుంటుంది అనే ఆలోచనతో రాజశేఖర్ ఉన్నాడని తెలుస్తోంది. కానీ ఆ సినిమాను ఇప్పటికే చాలా మంది ఓటీటీలో చూశారు.

# వర్మ లాంచ్ చేసిన 'కలియుగమ్ 2064' ట్రైలర్

'జెర్సీ' 'కృష్ణ అండ్ హిజ్ లీల' 'డాకు మహారాజ్' వంటి సూపర్ హిట్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్సన్ అండ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీ 'కలియుగమ్ 2064'. కిషోర్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రాన్ని 'ఆర్.కె.ఇంటర్నేషనల్' సంస్థపై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించారు. ద్విభాషా చిత్రంగా రూపొందిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా మే 9న తమిళ,తెలుగు భాషల్లో ఏకకాలంలో సమ్మర్ కానుకగా విడుదల కాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ అయిన 'మైత్రి డిస్ట్రిబ్యూషన్' సంస్థ విడుదల చేస్తుంది. ఇప్పటికే మణిరత్నం లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి విశేషాదరణ లభించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను సెన్సేషనల్ దర్శకుడు రాంగోపాల్ వర్మ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ అనంతరం దర్శకుడు రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ.. "ఇప్పుడే 'కలియుగమ్ 2064' ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఆబ్సోల్యూట్లీ ఒక ఫ్యూచరిస్టిక్ ఎక్స్పీరియన్స్ కలిగింది. ఫోటోగ్రఫి,క్యారెక్టర్స్ డిజైన్. ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్.. ఇలా అన్నీ ఒక మోడరన్ కైండ్ ఆఫ్ బుక్ చదివిన ఫీలింగ్ ఇచ్చాయి. మే 9న థియేటర్లలో రిలీజ్ అవుతుంది.





Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**